అభివృద్ధికే పట్టం కట్టండి

- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- కండువా కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్


రహ్మత్‌నగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, నవంబర్ 20 :అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టాలని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. రహ్మత్ నగర్ నగర్ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్ లో బీఆర్ఎస్ నాయకుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో రహ్మత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన 100 మంది యువకులు ఏఐఎంఐఎం పార్టీ నుంచి మాగంటి గోపీనాథ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. పార్టీ కండువాలను కప్పి ఎమ్మెల్యే మాగంటి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ..ఎస్సీఆర్ హిల్స్ లో నియోజకవర్గ ప్రజల కోసం ప్లేగ్రౌండ్ నిర్మించామని, ప్రతి సంవత్సరం యువత కోసం టోర్నమెంట్లు నిర్వహించి యువతలో ప్రతిభను వెలికి తీస్తున్నామన్నారు. రూ.11 కోట్లతో నీటి రిజర్వాయర్ నిర్మిస్తున్నామని దాని వల్ల రహ్మత్ నగర్,బోరబండ డివిజన్ల ప్రజలకు 30 సంవత్సరాల వరకు నీటి సమస్య ఉండదన్నారు. అదే విధంగా ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ఓటర్లు తిప్పికొడ్తారని పేర్కొన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ మరోమారు విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టనున్నదని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తాను చేపట్టిని అభివృద్ధిని చూసి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మాని కళ్లు తెరిచి అభివృద్ధిని చూడాలన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చేస్తూ తమ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందజేస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లోనూ ప్రతిక్షాలను గుణపాఠం తప్పదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సలావుద్దీన్,ఖాజా,కలీమ్, అర్షద్,ముస్తఫా,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో ఇంటింటికీ ప్రచారం...

ఎర్రగడ్డ, నవంబర్ 20: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌ను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించటం ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో సోమవారం వివిధ బస్తీల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. స్థానికుల నుంచి ఈ ప్రచారానికి విశేష స్పందన లభించింది. కారు గుర్తుకు ఓటేసి గోపీనాథ్‌ను గెలిపించుకుంటామని మహిళలు పేర్కొన్నారు. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు వంటి పథకాలు కొనసాగాలంటే కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని యువత తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్న రాజ్‌నగర్‌లో బోరబండ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ మోహన్, కోఆర్డినేటర్ విజయసింహా, రాజ్‌నగర్ అధ్యక్షుడు జైభీమ్ యాదగిరి, సుధాకర్, బాల్‌రాజ్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. సాయిబాబానగర్ బస్తీలో బీఆర్ఎస్ నేతలు రమేశ్‌నాయక్, ఏడీ మధు, రాజు, కిశోర్, రాములు, పెద్దిరాజు, రవి, వీరబాబు, స్వామి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాగంటికి మద్దతుగా ప్రచారం...

జూబ్లీహిల్స్,నవంబర్20: యూసుఫ్‌గూడలో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌కు మద్దతుగా మహిళలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం కృష్ణానగర్ ఏ బ్లాక్‌లో మహిళా నేత గీతా గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ, వ్యాపార సముదాయాలలో ప్రచారం నిర్వహించి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వస్త్ర దుకాణంలో షాపింగ్‌కు వచ్చిన మహిళలకు ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరించి బీఆర్ఎస్‌కే ఎందుకు ఓటు వేయాలని కోరుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

రాజ్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు కృష్ణమోహన్, విజయసింహ తదితరులు

కృష్ణానగర్‌లో బట్టల దుకాణంలో ప్రచారం నిర్వహిస్తున్న మహిళా నేత గీతా గౌడ్


సాయిబాబానగర్‌లో ప్రచారం చేస్తున్న రమేశ్‌యాదవ్, ఏడీ మధు

మాగంటి గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

జూబ్లీహిల్స్,నవంబర్ 20: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ బండారి రాజ్‌కుమార్ పటేల్ సూచించారు. సోమవారం డివిజన్‌లోని వెంకటగిరిలో స్థానిక బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును వివరిస్తూ గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు సురేందర్ యాదవ్, బసవరాజు, పేరుక రవి, అజర్, బాబి, పవన్ యాదవ్, కునాల్, మనోజ్, గణేశ్, లక్ష్మణ్, సాబెర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలోప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

కార్తిక వన భోజనాలు

వన భోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, నవంబర్ 20: అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ ను గెలిపించాలని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సోమవారం వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లో కార్తిక వన భోజనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ పార్వతుల కల్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ..కార్తిక వన భోజనాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేసి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎక్కడా మత ఘర్షణలకు తావు లేదని..తెలంగాణ ప్రశాంతంగా ఉందని అన్నారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధి ఈ పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి చేపట్టామని అన్నారు. సుపరిపాలన కొనసాగాలంటే బీఆర్ఎస్ ను మరోమారు గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య రావు,విజయ్, రామకృష్ణ,జీటీఎస్ దేవాలయం చైర్మన్ చిన్న రమేశ్,మాజీ కార్పొరేటర్ శ్యామ్‌రావు,నాయకులు నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు

గ్యార్వీ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, నవంబర్ 20: ఎర్రగడ్డ మానసిక వ్యాధుల దవాఖాన ప్రాంగణంలోని క్వార్టర్స్‌లో సలీవజావిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి కట్టెల శ్రీనివాస్ యాదవ్‌లతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ నగరంలో నిర్వహించే గ్యార్వీ ఉత్సవాలు మత సామరస్యాన్ని చాటుతాయన్నారు. మతాలకతీతంగా అందరూ పాల్గొని ప్రార్థనలు చేయటం గ్యార్వీ ఉత్సవాల ప్రత్యేకత అని అన్నారు. సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్‌ఖురేషీ, ఖదీర్, జావిద్, అజీమ్, నాను, శ్రీకాంత్, లియాఖత్ అలీతో పాటు విష్ణు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యకు పరిష్కారం

జూబ్లీహిల్స్,నవంబర్20: కలుషిత నీటి సమస్యలు.. లో ప్రెషర్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జలమండలి డివిజన్-6 జనరల్ మేనేజర్ హరిశంకర్ పేర్కొన్నారు. సోమవారం యూసుఫ్‌గూడ డివిజన్ లక్ష్మీనరసింహనగర్‌లో తాగునీటి సరఫరాను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీలలో నీటి నాణ్యతను పరిశీలించి బస్తీలలో తనిఖీలు నిర్వహించారు. వాటర్ వర్క్స్ డీజీఎం వాహబ్, ఎల్లారెడ్డిగూడ మేనేజర్ శ్యామ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఎన్‌నగర్‌లో నీటి స్వచ్ఛతను పరిశీలిస్తున్న జీఎం హరిశంకర్